# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం06 జనవరి 2025

Digital Edition






## ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రులు



ప్రజా గొంతుక డెస్క్ హనుమకొండ హయగ్రీవ గ్రౌండ్ లో ఆర్టీసీ 50 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. వరంగల్ కి 112ఎలక్ట్రిక్ బస్సుల కేటాయించారు. ఇక మొదటి దశగా ఈ రోజు 50 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ.సంక్రాంతి లోపు మరో 25 బస్సులు రోడ్డెక్కనున్నాయి.. అనంతరం మిగిలిన బస్సులు రోడ్డు ఎక్కుతాయి. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%ో% జిల్లాకు మొత్తం 112 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగ ఈరొజు 50 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకుంటున్నామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని%ో% ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. మహిళలు 4350 కోట్ల రూపాయల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారన్నారు. అక్యుపేన్సి గతంలో కంటే రెట్టింపు అయింది.. ఆర్టీసీ ఉద్యోగుల వల్లే సాధ్యం అవుతుంది వారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ కోసం కోట్లడిన ఆర్టీసీ ఉద్యోగులు బస్ కా పెయ్య నై చెలిగ అనే ఉద్యమాన్ని చేపట్టారన్నారు. వారికి 2013 బాండ్స్ ఇచ్చాం.. 21 శాతం పీఆర్సీ ఇచ్చామని%ో% ఆర్టీసీ లో కారుణ్య నియామకాలు చేపట్టామని గుర్తు చేశారు.



## బెంగళూరులో ఇద్దరికి సోకింది హెచ్ఎంపివి వైరస్సే..


ప్రజా గొంతుక డెస్క్ బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్ఎంపివి వైరస్ సోకినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ చిన్నారులకు సోకింది.. చైనాలో విస్తృతంగా సోకుతున్న హెచ్ఎంపివి వైరస్సే అని ఐ సి ఎం ఆర్ ధృవీకరించింది.ఆ చిన్నారులకు అదే వైరస్ సోకిందని వెల్లడించింది. రొటీన్ సర్వేలియన్స్‌లో వారిద్దరిలో మల్టిపుల్ రెస్పిరేటరీ వైరల్ పాథోజోన్స్‌ను గుర్తించామని వెల్లడించింది. ఇప్పటికే ఈ వైరస్ కేసులు చైనాతో పాటు పలు దేశాల్లో కూడా నివేదించబడ్డాయని, మన దేశంలో కూడా రెండు కేసులను గుర్తించామని తెలిపింది.ఆ ఇద్దరు చిన్నారులు ఇప్పటి వరకు ఎలాంటి అంతర్జాతీయ ప్రయాణాలు చేయలేదని, వారికి ఆ వైరస్ సోకడం అనేది గమనార్హం అని వెల్లడించింది. వారిద్దరూ ప్రస్తుతం బాప్టిస్టు ఆసుపత్రిలో పొందుతున్నారని, వారికి ఎలాంటి ప్రమాదం లేదని తెలిపింది. ప్రస్తుత డేటా ప్రకారం మన దేశంలో ఈ హెచ్ఎంపివి వైరస్ కేసుల పెరుగుదల విస్తృతంగా లేదని, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది.

## మెట్రో రైలు విస్తరణకు సహకరించండి

ప్రజా గొంతుక డెస్క్ మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకరించాలని ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకామనీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..చర్లపల్లి టెర్మినల్ ప్రారంభిస్తున్నందుకు ప్రధానికి శుభాకాంక్షలు. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాను. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకారం అందించండి.దేశంలో కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఒక్కో ఒడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామని చెప్పారు. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ.కు పైగా పరిధి విస్తరించిందన్నారు. జమ్ముకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయన్నారు. మంగళవారం చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొనగా చర్లపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రానికి ముఖ్యమంత్రినైనా కుప్పానికి ఎమ్మెల్యేనే




ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పానికి ఎమ్మెల్యేనే అని, 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు.2024 ఎన్నికల తర్వాత నేను 2వ సారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్ గా యువ ఐఏఎస్ కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదాపు 65 వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకున్నాము. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్ గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ - 2029 రూపొందించామని అన్నారు.

## రామ్ చరణ్ అభిమానులు మృతి..

### పరిహారం ప్రకటించిన పవన్, చరణ్



ప్రజా గొంతుక డెస్క్ రాజమహేంద్రవరంలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకలో పాల్గొని తిరిగి ఇళ్లకు వెళుతున్న క్రమంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) ప్రమాదవశాత్తు మరణించారు.ఘటన గురించి తెలిసిన వెంటనే నిర్మాత దిల్‌రాజు మీడియా సమక్షంలో వెంటనే స్పందించారు. ఆయన మాట్లాడుతూ "'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఆ విషయంపై మేం సంతోషంగా ఉన్న సమయంలో ఇలా ఇద్దరు అభిమానులు తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో చనిపోవటం ఎంతో బాధాకరం. వారి కుటుంబాలకు నేను అండగా ఉంటాను. నా వంతుగా వారి కుటుంబాలకు చెరో రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాను. ఇలాంటి ఘటన జరిగినప్పుడు కుటుంబాల్లో ఎంత బాధ ఉంటుందో అర్థం చేసుకోగలను. వారికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను" అని అన్నారు.ఇక రాజమహేంద్రవరంలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను సక్సెస్ చేసినందుకు అందరికీ థ్యాంక్స్ చెప్పారు దిల్ రాజు. ఈవెంట్ గ్రాండ్‌గా జరగడానికి ప్రధాన కారణం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అని కొనియాడారు. సంక్రాంతికి విడుదల అవ్వనున్న చిత్రాలకు టికెట్ ధరలు సవరించి, బెనిఫిట్ షోలకు వెసులుబాటు కల్పించినందుకు ఏపీ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరోనా తర్వాత తన సినీ కెరీర్‌లో కూడా ఎత్తుపల్లాలు చూసినట్లు చెప్పారు. సక్సెస్ లేకపోతే ఇండస్ట్రీలో మనగలగలేమని వెల్లడించారు. గేమ్ ఛేంజర్‌ను పాన్ ఇండియా రిలీజ్ కాబట్టి ఎంతో ఒత్తిడితో పనిచేస్తున్నట్లు చెప్పారు.

# రామగుండం కమిషనరేట్ పరిధిలో చైనా మంజా నిషేదం. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఒక ప్రకటన లో తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు రామగుండము పోలీస్ కమిషనరేట్ లో చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారని, గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని సీపీ తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుందని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఉంటేఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# రైతుభరోసా పేరిట రైతులకు పంగనామాలు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

లక్షెట్టిపెట్ అంబేద్కర్ చౌరస్తా లో రైతులతో నిరసన కార్యక్రమం నిర్వహించిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



లక్షటీ పెట్ లో సోమవారం మంచిర్యాల మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు ఆధ్వర్యంలో రైతులకి రైతు భరోసా పేరిట 15000 ఇస్తాన ని 12,000 ఇవ్వడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ చౌక్ లో ధర్నా నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ ఏటా రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి ఊరించి చివరికి 12 వేలే ఇస్తామని రైతుల ఉసురు పోసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలకు ఇచ్చిన ప్రధాన హామీకి పాతరేసినందుకు రైతు డిక్లరేషన్ కాపీకి, గ్యారెంటీ కార్డులకు గొయ్యి తీసి బొందపెట్టే మాయ మాటలు చెప్పి రైతన్నల ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చినాక మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి,మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణలు చెప్పాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలి ఈ ప్రభుత్వ నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం దగా నయవంచన అని మరోసారి రుజువైంది రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు గతంలో మేము ఇచ్చిన రైతుబంధును బిచ్చమేస్తున్నారు అంటూ విమర్శించిన కాంగ్రెస్%ౌ% ఇప్పుడు వెయ్యి రూపాయలు పెంచి మోసం చేయడమంటే రైతన్నను అవమానించడమేమా ప్రభుత్వం రైతుబంధు 72 వేలకోట్లు, రైతు రుణమాఫీ 27 వేల కోట్లు మొత్తంగా లక్ష కోట్లను రైతన్నల ఖాతాల్లోకి పంపిందికానీ ఈ కాంగ్రెస్ ఉన్న పథకాలను ఉడగొడుతుంది, రైతన్న నడ్డి విరుస్తుందిఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ప్రతి ఒక్క రైతన్నకు ఎకరానికి 15000 చొప్పున రైతు భరోసాను అమలు చేయాల్సిందే అని వారు డిమాండ్ చేశారు.అప్పటిదాకా తెలంగాణ రాష్ట్ర రైతాంగం పక్షాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే ఉంటాం అని అన్నారుఈ కార్యక్రమంలో లక్షెట్టిపెట్ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్,మండల అధ్యక్షులు పాదం శ్రీనివాస్ చుంచు చిన్నయ్య, దండేపల్లి మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో విద్యుత్ బీసీ ఉద్యోగుల మహాసభ - ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ,ఎంపీ ఈటల రాజేందర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి(మిర్యాలగూడ నల్లగొండ జనవరి: 06



హైదరాబాద్ విశ్వేశ్వరయ్య భవనంలో జనవరి 8న బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు విద్యుత్ బీసీ ఉద్యోగుల 19వ రాష్ట్ర మహాసభ ఘనంగా జరగనుంది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, విద్యుత్ బీసీ సంఘం సలహాదారులు ఆర్. కృష్ణయ్య , ఎంపీ ఈటల రాజేందర్ హాజరుకానున్నారు. ఈ మహాసభలో విద్యుత్ సంస్థల్లో ఉన్న ప్రధాన సమస్యలు, ఉద్యోగుల డిమాండ్లపై చర్చించనున్నారు.విద్యుత్ బీసీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు కోడెపాక కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ సోమవారం పత్రిక ద్వారా ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.మహాసభలో ప్రస్తావించనున్న ప్రధాన డిమాండ్లు:1. జూన్ 2, 2014 తర్వాత ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి.2. మెరిట్ ప్రాతిపదికన సీనియారిటీలను ప్రకటించి ఇప్పటికే ఇచ్చిన పదోన్నతులను రెగ్యులర్ చేయాలి.3. 1999 నుండి 2004 వరకు ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.4. సుమారు 24,000 ఆర్టిజన్లకు అర్హతల మేరకు పదోన్నతులు ఇవ్వాలి.5. ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 15 వేల సీలింగ్‌ను ఎత్తివేసి వాస్తవ బేసిక్, డి ఎ లపై జమ చేయాలి.6. జెన్కోలో కారుణ్య నియామకాలలో ఇంజనీరింగ్ అర్హత కలిగిన అభ్యర్థులకు సబ్ ఇంజనీర్ ఉద్యోగం ఇవ్వాలి.7. విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల నియామకాలలో 50% పోస్టులు బీసీ అధికారులచే భర్తీ చేయాలి.ఈ మహాసభకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మేంద్రరావు, ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రుడు, నల్గొండ జిల్లా అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వై.వి.గిరి, బచ్చు రామ్ చందర్, సీతారాములు, చంద్రశేఖర్, రామ్మూర్తి, సత్యనారాయణ, ఈశ్వర్ తదితరులు పాల్గొంటారని పత్రికా ద్వారా వివరించారు.

# టాప్ కంపెనీ నుంచి మంచి స్కూటర్ వచ్చేస్తుంది.ఇక మార్కెట్‌లో దబిడి దిబిడే!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2025" కోసం ఆటోమొబైల్ ప్రేమికులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. జనవరి 17, 18న జరిగే ఈ ఈవెంట్‌లో లాంచ్ అయ్యే కొత్త కార్లు, బైక్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు.. వాహన తయారీ సంస్థలు కూడా తమ కొత్త వెహికల్స్‌తో అందరినీ ఆశ్చర్యపరిచేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే అనేక సంస్థలు తమ వాహనాలకు సంబంధించిన గ్లింప్స్‌ని కూడా విడుదల చేశాయి. ఇదే కోవలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన టూ-వీలర్స్ బ్రాండ్ హీరో మోటోకార్ప్ కూడా కొత్త స్కూటర్‌నిని లాంచ్ చేసేందుకు రెడీ అవుతోంది. ఇందులో భాగంగా. తమ బ్రాండ్ నుంచి పేరొందిన హీరో డెస్టినీ 125ని సరికొత్త అవతారంలో లాంచ్ చేయనుంది. ఆ విశేషాలు మీకోసం.సరికొత్త డెస్టినీ 125 స్కూటర్‌ని త్వరలో తీసుకురానున్నట్లు ఇదివరకే హీరో సంస్థ ప్రకటించింది. అయితే దీని లాంచ్ తేదీ మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. అయితే ఆటో ఎక్స్ పో 2025లోనే ఈ స్కూటర్‌ని లాంచ్ చేసే అవకాశం ఉంది. ఈ స్కూటర్‌ను హీరో సంస్థ తొలుత 2024 లోనే విడుదల చేయాలని భావించినప్పటికీ కొన్ని కారణాల రీత్యా దీని విడుదలను వాయిదా వేసింది. ఇప్పుడు ఆటో ఎక్స్‌లో ప్రవేశపెట్టనున్నారు.ఈ స్కూటర్ ఫ్రంట్ మోడ్రన్ రెట్రో లుక్‌లో కనిపించనుంది. ఈ స్కూటర్‌లో కొత్త డిజైన్‌లో హెడ్‌లైట్స్, సైడ్ ప్యానల్స్ స్టైలిష్ లుక్‌ను అందించనున్నాయి. ఈ స్కూటర్‌లోని టాప్ వేరియంట్ పూర్తిగా బ్లాక్ షేడ్‌లో దర్శనమివ్వనుంది. ఈ స్కూటర్‌లో కొత్తగా ఆప్రాన్, మిర్రర్స్, సైడ్ ప్యానెల్, టెయిల్‌ల్యాంప్స్ కాపర్ ఇన్‌సర్ట్‌ని కలిగి ఉంటుంది. అందువల్ల లుక్ డిఫరెంట్‌గా ఉండనుంది.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం.

ప్రజా గొంతుక న్యూస్ /పెద్దపల్లి




ఆదివారం రోజున శ్రీ నృసింహ శివ కిరణ్ గార్డెన్ మంథని లో జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గార్లపాటి శ్రీనివాస్ హాజరైనారు.జిల్లా గవర్నర్ గా ఇల్లందుల కిషోర్ కుమార్, క్యాబినెట్ సెక్రెటరీ జైన అర్చన, క్యాబినెట్ కోశాధికారి భోనగిరి వేణుగోపాల్ లు ప్రమాణ స్వీకారం చేశారు.జోన్ చైర్ పర్సన్ గా కాసం సత్యనారాయణ, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ యాంసాని రమాదేవి, బాదం వాణి, జిల్లా ఇన్చార్జ్ ఆఫీసర్ గా అల్లంకి లింగమూర్తి, జిల్లా చైర్పర్సన్ జైశెట్టి సుమ,వాసవి క్లబ్ సుల్తానాబాద్ నూతన అధ్యక్షుడిగా అల్లంకి హరీష్, ప్రదాన కార్యదర్శి రామిడి రవిందర్, కోశాధికారి అనుగం వంశీ, ఉపాధ్యక్షులు పుల్లూరి రమేష్, నార్ల శ్రీనివాస్ ,జాయింట్ సెక్రెటరీ జైశెట్టి రాంప్రసాద్, ఆర్గనైజేంగ్ సెక్రటరీ చకిలం పవన్ లు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ ఈ సంవత్సరం సర్వీస్ ఇజ్ ఫస్ట్ అని సూచించారు.వారి సూచనల మేరకు జిల్లా వి107ఏ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని కోరుకుంటూ ప్రమాణ స్వీకారం చేసిన నూతన గవర్నర్,కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ముఖ్య అతిథి ని అంతర్జాతీయ నాయకులు,జిల్లా గవర్నర్, వాసవి క్లబ్ సుల్తానాబాద్ వారు ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్, క్యాబినెట్ సెక్రెటరీ జైన అర్చన,క్యాబినెట్ కోశాధికారి భోనగిరి వేణుగోపాల్, అంతర్జాతీయ అధికారులు ముక్తా శ్రీనివాస్, రేణికుంట్ల శ్రీనివాస్ కలికోట శ్రీనివాస్, కటకం హరీష్ ,సిరిపురం సత్యనారాయణ ,ఆవునూరి శివలీల,సిరిపురం రాజేష్, వాసవి క్లబ్ సభ్యులు , ఆర్యవైశ్య సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ యుద్ధ అనాథ దినోత్సవం.

అనాథలకు పనులు పంపిణీ చేసిన చౌహన్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 6:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, మగ్దుంపూర్ దొంతి గ్రామం సమీపంలోని బేతని సంరక్షన్ అనాధ ఆశ్రమంలో సోమవారం ప్రపంచ యుద్ధఅనాథల దినోత్సవం సందర్భంగాగిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు %వీ. ాా% చౌహాన్ కుటుంబ సమేతంగా వచ్చి అనాథ ఆశ్రమంలో ఉన్నటువంటి అనాథ పిల్లలకు వృద్ధులకు ప్రపంచ అనాథల దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి వారిని పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేకు ని కూడా వారిని తినిపించడం జరిగింది. ఆశ్రమంలో ఉన్నటువంటి అనాథ పిల్లలు చాలా సంతోషపడ్డారు.వృద్ధులు కూడా చెప్పట్లతో సంతోషించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జి కర్మల్ మేడం ఆశ్రమ డైరెక్టర్ ఫాదర్ సజీవర్ధీస్ పాల్గొన్నారు.

# శరవేగంగా విస్తోరిస్తోన్న హెచ్.ఎం పీ.వీ వైరస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి( భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా శరవేగంగా నిర్ణయాలను తీసుకుంది.ఈ మేరకు తెలంగాణ ప్రజారోగ్యం- కటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ బీ రవీందర్ నాయక్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క హెచ్ఎంపీవీ కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. దీని బారిన పడకుండా ఉండటానికి పలు సూచనలు ఇచ్చారు.చేయాల్సినవి. దగ్గు, తుమ్ముతున్నప్పుడు నోటికి లేదా ముక్కుకు హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్‌ను అడ్డు పెట్టుకోవాలి.సబ్బు లేదా అల్కహాల్‌తో కూడిన శానిటైజర్‌తో తరచూ చేతులను శుభ్రపర్చుకోవాలి.గుంపుగా ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదు. అలాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్లూతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండాలి.జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నప్పుడు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదు. గుంపులో తిరగకూడదు.చాలినంత మంచినీళ్లు తీసుకోవాలి. పౌష్టికాహారాన్ని స్వీకరించాలి.అనారోగ్యం బారిన పడినప్పుడు ఇతరులను కలుసుకోవడాన్ని తగ్గించాలి. ఇంట్లోనే ఉండాలి.గాలి ధారాళంగా వచ్చేలా చేసుకోవాలి.కంటి నిండా నిద్రపోవాలి.చేయకూడనివి.ఇతరులకు షేక్ హ్యాండ్స్ ఇవ్వకూడదు. ఒకసారి వినియోగించిన టిష్యూ పేపర్లు, హ్యాండ్ కర్చీఫ్‌ను మళ్లీ వాడకూడదు. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో దూరంగా ఉండాలి.తరచూ కంటిని నలుపుకోవడం, ముక్కు, నోటిని చేత్తో తుడుచుకోవడాన్ని మానుకోవాలి.బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదు.డాక్టర్‌ను సంప్రదించకుండా సొంతంగా ఎలాంటి మెడిసిన్ వాడకూడదు.

# మురికి కూపంగా మొసంగి గ్రామం....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా : జనవరి: 06



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం మొసంగి గ్రామం ప్రత్యేకాధికారుల పాలనలో మురికి కూపంగా తయారయ్యింది.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక రోడ్లపైనే మురికి నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యదర్శికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిధులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.త్వరలో గ్రామ సమస్యలపై కలెక్టర్‌ను కలుస్తామని గ్రామ యువకుడు కామసాని మధు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను.



## క్యూ న్యూస్ శనార్తి తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: నల్గొండ జిల్లా : జనవరి:06

క్యూ న్యూస్ శనార్తి తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దినేష్ నాయక్, మిర్యాలగూడ ఇంచార్జ్ నడ్డి శివకృష్ణ, నల్గొండ ఇంచార్జ్ కలిమ్ ఖాన్, నకిరేకల్ రిపోర్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు



## డాక్టరేట్ వచ్చిన పల్లె క్రాంతిరాజు ను సన్మానించిన బిజెపి నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్ అధ్వర్యంలో శాతవాహన విశ్వ విద్యాలయం ఫార్మసీ కళాశాల సహాయ ఆచార్యులు సుల్తానాబాద్ మున్సిపాలిటీ 5వవార్డ్ కు చెందిన పల్లె క్రాంతిరాజును హైదరాబాద్ లోని జెఎన్టీయూ ఆచార్యులు జి.కృష్ణ మోహన్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ మొమోర్డికా చారన్షియా ఆన్ ఫార్మకొ కైనెటిక్స్ ఆండ్ ఫార్మాకో డైనమిక్స్ ఆఫ్ ఓరల్ హైపో గ్లైసిమిక్ డ్రగ్స్ ఇన్ డయాబెటిక్ ర్యాట్స్ అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా లభించిన సందర్భముగా బిజెపి నాయకులు సన్మానించారు. ఈ పరిశోధన మధుమేహ వ్యాధిగ్రస్తుల చికిత్సలో ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు కూకట్ల నాగరాజు, కందునూరి కుమార్, ఎనగందుల సతీష్, కోయాల్కర్ నాగరాజు, పోచంపల్లి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం....




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా :జనవరి:06

నల్లగొండ జిల్లా అనుముల మండల కేంద్రంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కింద ప్రతి ఎకరాకి రూ. 12,000 ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, నాయకులు రాజా రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కాకునూరు నారాయణ గౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లమోతు సిద్ధార్థ కి నూతన సంవత్సర-2025 శుభాకాంక్షలు తెలిపిన పార్టీ వేములపల్లి మండల ఉపాధ్యక్షుడు నక్క నాగరాజు, నక్క శ్రీధర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: (మిర్యాలగూడ) నల్లగొండ జిల్లా :జనవరి:06



నూతన సంవత్సరం 2025 పురస్కరించుకొని మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు బి ఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ ని మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర-2025 శు భాకాంక్షలు తెలియజేశారు

## తపస్ కాలమానిని ఆవిష్కరణ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 6:




మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి బుచ్చ నాయక్ చేతుల మీదుగా తపస్ కాలమని ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండల్ రెడ్డి, రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే పిఆర్సిని ప్రకటించాలని, నాలుగు డీఏలను విడుదల చేయాలని అన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలన్నారు. తపస్ నాయకులు రామారావు, మల్లేశం, శేఖర్, వెంకట్ రెడ్డి, రాము , అభిలాష్, రేఖా, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన విహారయాత్రకు ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 6

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పిల్లలు విజ్ఞాన విహారయాత్రకు వెళ్లడం జరుగుతుంది.పిల్లలు అడిగిన వెంటనే కాదనకుండా తన సొంత నిధుల నుండి 15 వేల రూపాయలు పిల్లలకు ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.ఈ కార్యక్రమంలో టి.రవీందర్ రెడ్డి, దుర్గారెడ్డి, లక్ష్మణ్ చారి, చాకలి శ్రీనివాస్, వడ్ల శ్రీనివాస్, బొల్లారం శ్రీకాంత్, బొల్లారం భాను ప్రకాష్, సారా మోహన్లాల్, స్వామి, సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీఎం కప్ పోటీలో రాష్ట్రస్థాయిలో యోగ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్ పోటీల్లో కోరుట్ల పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్నటువంటి కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన కొండవేని మీక్విత్ యోగ విభాగంలో రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు.....ఈ సందర్భంగా పైడిమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్ మాట్లాడుతూ పైడి మడుగు గ్రామానికి చెందిన విద్యార్థి కొండవేని మీక్విత్ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడ పట్ల వర్షం వ్యక్తం చేస్తూ కొండవేని మీక్విత్ ను అభినందించారు.. విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా వారి యొక్క నైపుణ్యాన్ని గుర్తించి వివిధ రంగాల్లో వారి ప్రతిభను కనబరిచేటట్టు విద్యార్థులను ప్రోత్సహించడం ఎంత అవసరమని ఈ సందర్భంగా తెలిపారు.పైడి మడుగు గ్రామానికి చెందిన కొండవేని మీక్విత్ గోల్డ్ మెడల్ సాధించిన పట్ల కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ హర్షం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో మరెన్నో పథకాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు....

# శివాలయం పనులను పరిశీలించిన చిట్టేడి జనార్ధన్ రెడ్డి

వలిగొండ జనవరి 6 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలంలోని.అరూరు గ్రామంలోని శివాలయమును పరిశీలించిన మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్ధన్ రెడ్డి పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి పాల్గొని దేవాలయ అభివృద్ధి పనులను పురాతన శివలింగాన్ని దర్శించడం జరిగింది కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ జిలకల దానయ్య మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు కనకాచారి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మచ్చగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ ఆరూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్ గౌడ్ మచ్చ గిరి గుట్ట ధర్మకర్త వెలిమినేటి యాదగిరి చిలకమర్రి బ్రహ్మచారి ఓరుగంటి రామచంద్రం పిట్టల సుధాకర్ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్ వెలిమినేటి సంతోష్ పాండాల గణేష్ ఉడుత రామకోటి జినకల అశోక్ కళ్లెం వీరస్వామి ఎర్ర మత్స్యగిరి జాడ నవీన్ బత్తిని నగేష్ పిట్టల శివ గోగుబిక్షం శాంతి పంతులు తదితరులు పాల్గొని సోలిపురం శ్రీకాంత్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగినది



## కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రికి వినతి పత్రం అందజేసిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్

మెట్రో రైలు శంషాబాద్ వరకు విస్తరించాలి వందే భారత్ రైలు హాల్టింగ్‌లను ఏర్పాటు చేయాలి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ ప్రజా గొంతుక,/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం కలిసి, శంషాబాద్ వరకు మెట్రో రైలు విస్తరణ,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వందే భారత్ రైలు హాల్టింగ్‌లను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసింది.ఈ సందర్భంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ, శంషాబాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ రహదారి, ఓఆర్ఆర్ వంటి అత్యాధునిక సౌకర్యాలు ఉన్నందున, నిత్యం ప్రజల రాకపోకలు అధికంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం మెట్రో రైలు శంషాబాద్ వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వందే భారత్ రైలు హాల్టింగ్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సహాయ మంత్రివర్యులు ఈ విషయంపై సానుకూలంగా స్పందించినట్లు మహేందర్ వెల్లడించారు.

## వలిగొండలో.బిఆర్ఎస్ పార్టీ రాస్తారోకో

వలిగొండ జనవరి 6 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు పైన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ప్రచారంతో ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చుడం లేదని ప్రభుత్వం హామీలను నెరవేర్చేంతవరకు ప్రతిరోజు ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకన్న గౌడ్, మొగుళ్ళ శ్రీనివాస్ దేగల పాండు మమత మద్దెల మంజుల కొమురెల్లి సంజీవరెడ్డి సురకంటి వెంకటరెడ్డి అప్రోచ్ బాలకృష్ణారెడ్డి రమేష్ లింగస్వామి ఆశయ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు



# మీరు ఇచ్చిన హామీ నిలబెట్టుకోండి రెండు పంటలకు 15000 ఇవ్వండి






ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన ద్రోహాన్ని ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా రైతు నిరసనలో భాగంగా మండల కేంద్రంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపండగల ఉండే వ్యవసాయాన్ని కష్టంలోకి నెడుతూ రైతులకు ఆశ చూపుతూ ఆర్థికంగా దెబ్బతీయడానికి కుట్ర చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారుమే 6 2022 సంవత్సరం నాడు రైతు డిక్లరేషన్ పేరుమీద రాహుల్ గాంధీ సోనియా గాంధీ మరియు ప్రియాంక గాంధీ ని ఈనాటి ముఖ్యమంత్రి ఆ నాటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వరంగల్లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో రైతు డిక్లరేషన్ పెట్టి రైతులకు ప్రతి ఎకరాకు రెండు పంటలకు గాను 15 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి నేడు సంవత్సరానికి 12,000 రూపాయలు మాత్రమే ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఈ మోసాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ నేడు రైతు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు నిన్న తెలంగాణ గౌరవ ఉపముఖ్యమంత్రి వర్యులు వరంగల్ కి వస్తే ఈ విషయమై వారిని అడగాలని హనుమకొండ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ , నిర్వహించామనిఈ విషయం పై మాట్లాడిన వెంటనే వందల మంది పోలీసులతో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని చుట్టుముట్టి మమ్మల్ని నిర్బంధించారనీఈ రోజు తీసుకుంటే పదివేలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 15000 ఇస్తానని ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారునర్సంపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలిచిన మాధవ రెడ్డి కాంగ్రెస్ వస్తేనే మార్పు వస్తుంది కాంగ్రెస్ వస్తేనే రైతు బంధు 15000 వస్తుందని చెప్పి గద్దెనెక్కి ఇప్పుడు రైతులకు కనబడకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని ఉపాధి హామీ గైడెన్స్ ద్వారా ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న ప్రతి రైతుకు జాబ్ కార్డును ఇష్యూ చేసింది కేంద్ర ప్రభుత్వంజాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క రైతుకు 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వాలి అదే విధంగా ఎలక్షన్స్ ముందు ఒప్పుకున్న ప్రకారం రైతు భరోసా 15 వేల రూపాయలు రెండు పంటలగాను ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇవ్వకపోతే ప్రజా ప్రతినిధులందరూ హైదరాబాద్ కె పరిమితం కావలసి వస్తుందని స్పష్టం చేశారుధర్నా కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

ప్రజా గొంతుక జనవరి 6 డివిజన్ ప్రతినిధి శిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



బీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా -కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణం ప్రభుత్వం 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలే అంటూ సవాలక్ష కండీషన్లు పెట్టి, జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపున్నది రేవంత్ ప్రభుత్వం. ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్ ను రైతన్నలు పాతరేస్తారు.మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవుకాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతది.-కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతాంగానికి అర్థమైపోయింది.తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడుడిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారురైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది. ఎందుకు సంబరాలు చేయాలి రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకాకేసీఆర్ రైతుబంధుగా నిలిచారు. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారు-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. కొండమల్లెపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన రావుల వెంకటయ్య బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రావుల వెంకటయ్య కరెంట్ షాక్ తో మృతి చెందారు. రావుల వెంకటయ్య బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది.సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ కుమారుడు రావుల రమేష్ కు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వం 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలే అంటూ సవాలక్ష కండీషన్లు పెట్టి, జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపున్నది రేవంత్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు . ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే. తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించరు అని అన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్ ను రైతన్నలు పాతరేస్తారు అని తెలిపారు. మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతది అని అన్నారు కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతాంగానికి అర్థమైపోయింది అని ఆయన తెలిపారు తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడు అని తెలిపారు.డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారు అని గుర్తు చేశారు.రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది. ఎందుకు సంబరాలు చేయాలి రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా? అని ఆయన అన్నారు.ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు.కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగా రెడ్డి, రావుల వెంకటేశ్వర్లు,వస్కుల కృష్ణయ్య, గుండాల రాజేష్,వాడిత్య బాలు,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతతో మెదలాలి అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చిట్టె జ్యోతి

ప్రజా గొంతుక న్యూస్ జనవరి6 నర్సంపేట





ప్రతి తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతతో మేదలాలని అప్పుడే పిల్లలు ఉన్నత స్థానానికి ఎదుగుతారని అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చిట్టె జ్యోతి అన్నారు.ఈరోజు అమీనాబాద్ మోడల్ స్కూల్ నందు పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చిట్టే జ్యోతి మాట్లాడుతూ నెల రోజులకు ఒకసారి పాఠశాలకు వచ్చి విద్యార్థుల యొక్క హాజరు శాతాన్ని చూసి వారి మంచి చెడులను చూడాలని పేరెంట్స్ కు పిలుపునిచ్చారు.కానీ కొందరు తల్లిదండ్రులు పలుమార్లు పిలిచినప్పటికీ పాఠశాల ఆవరణలోకి రావడానికి ఇష్టపడటం లేదని అలా అయితే పిల్లలు వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రతి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వారి పిల్లల మంచి చెడులను గమనించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు టి.సుధాకర్, రాము, రాజేంద్రప్రసాద్, మీనా కుమారి మరియు పేరెంట్స్ మన్నెం ఉపేంద్ర వీరేందర్ రెడ్డి,కె.అరుణ, పి.అనిత, సిహెచ్ శిరీష,ఎల్ అనిత, సుహాసిని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థాన సంకీర్తనలో పాల్గొన్న శ్రీరామదాసు భజన మండలి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 06



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం శ్రీరామదాసు భజన మండలి జిల్లా అధ్యక్షుడు మాందాడ రాజు ఆధ్వర్యంలో ప్రగతిసింగారం గ్రామానికి చెందిన శ్రీరామదాసు మహిళ భజన మండలి తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు మాందాడి రాజు తెలిపారు ఈ కార్యక్రమంలోరామదాసు భజన మండలి ప్రగతి సింగారం భజన బృందానికి గురువు సంతోష్ బాబు, భజన సభ్యులు సృజన, సంధ్య, పద్మ, అరుణ దేవి, సుమతి, సుకన్య, రాజశ్రీ, అనురాధ, స్పందన సాయి రవళి, స్నేహ, వేణుగోపాల్, చంద్ర కుమార్, లక్ష్మణ్ సదానందం, రాజు, భజన మండలి సభ్యురాలు, సభ్యులు అందరూ కలిసి తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన భజన, భక్తి గీతాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత భజన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు.

## నర్సంపేటలో ఘనంగా రాణా ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 6 నర్సంపేట



భారతీయ జనతా పార్టీ నర్సంపేటపట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్ ఆధ్వర్యంలో పుట్టినరోజు జరుపుకుంటున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆపద అంటే నేను ఉన్న అంటూ, నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ, ఎన్నో అటుపోటులు ఎదుర్కొని కాషాయ సేనాలో పనిచేస్తూ, ఈ భారతమాతకు, పుట్టిన నా మాతృదేశానికి సేవ చేయాలనే దృఢసంకల్పంతో ఉన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జన్మదినము సందర్భంగా నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో... నర్సంపేట పట్టణ 17వ వార్డు బోడ గోల్యా నాయక్ రూరల్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రాము నర్సంపేట పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్, చిలువేరు అన్వేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు తౌటం నిశాంత్, ఎస్టి మోర్చా , యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, చిన్నికృష్ణ, ముత్యాల శ్రీనివాస్, ఉషా కిరణ్ వరంగల్ జిల్లా నాయకులు సీనియర్ కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు మరియు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## రాఘనేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలి జిల్లా కలెక్టరుకు వినతిపత్రం.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



పెద్దపల్లి మండల పరిధిలోని రాఘనేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలని తంగెడ రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ, చిన్న జిల్లాల ఏర్పాటులో భాగంగా పెద్దపల్లి మండల కేంద్రాన్ని జిల్లాగా మార్చారని తెలిపిన ఆయన రూరల్ మండలాన్ని రాజకీయ కారణాల వల్ల ఏర్పాటు చేయలేదన్నారు. మళ్ళీ కొత్త మండలాల అంశం తెరమీదకు రావడాన్ని స్వాగతించిన ఆయన మండల కేంద్రానికి ఉండవలసిన అన్ని అర్హతలు రాఘనేడు గ్రామానికి ఉన్నాయన్నారు. 13గ్రామ పంచాయతిలకు సమాన దూరంలో ఉండటంతో పాటు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయదలిచిన ఎయిర్ పోర్టుల జాబితాలో రాఘనేడు పేరు ఉండటం గమనించాలని కలెక్టరుకు వివరించారు. రాఘనేడును రూరల్ మండలంగా ప్రకటించని పక్షంలో ఉద్యమాలకు పిలుపునిస్తామని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుర్ర అంజయ్య, మల్కా కుమారస్వామి, మామిడిపల్లి బాపయ్య, పిప్పళ్ళ శ్రీనివాస్, గుమ్మడి విజయ్, సూత్రం పరమేష్, తాళ్ల లక్ష్మణ్, గుర్రాల లింగయ్య, చింతపండు మల్లయ్య, కట్ల కనకయ్య, చింతపండు శంకరయ్య, మల్కా మధు, మల్కా కొమురయ్య, రామోజీల చారి, ఇల్లందుల అంజిబాబు, వేల్పుల బాపు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి ఎగవేత



ప్రజా గొంతుక : పెబ్బేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు 15000 రూపాయలు ఇవ్వాలని పెబ్బేరు మండల టౌన్ బి ఆర్ ఎస్ వనం రాము లు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక దండగ కాదు వ్యవసాయం పండగఅనేలా చేసి చూపించిన ఘనత కెసిఆర్ ది ఎన్నికలవేల నేనున్నదేడ్డిమా క్ గానే రైతుబంధు వేయకపోవడానికి అంటివి మరి సంవత్సరం కావస్తున్న రైతుబంధు వెయ్యలే అది వెయ్యకపోగా నువ్వు చెప్పిందే కదా ఎకరానికి 15000 అని మళ్లీ ఇప్పుడు మాట మార్చి 12000 అంటున్నావ్. కెసిఆర్ 10000 ఇస్తుంటే బిచ్చగాలమ అని అంటివి, మరి నువ్వు చెప్పిందన్ ఇవ్వు అంటే అది లేదు. నువ్వు చెప్పే మాటలకు అంతుఅదుపు లేదు?కళ్యాణ లక్ష్మి లక్ష్ కెసిఆర్ ఇస్తే నువ్వేమో లక్ష తులం బంగారం ఇస్తానని మాటే ఇచ్చి ఇవ్వడం లేదుఅనిబిఆర్ నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ

ప్రజా గొంతులో న్యూస్ జనవరి 6 నర్సంపేట



రైతు భరోసా పథకంలో ఎకరాకు రూ 15 వెలు ఇవ్వాలి మండల కమిటీ డిమాండ్మహేశ్వరం లోని గురుజాల క్రాస్ రోడ్డు వద్ద రైతులకు మద్దతుగా ధర్నా, రాస్తారోకోకాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ప్రతీ ఎకరాకు రైతు భరోసా 15 వెలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మెరకు నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం లోని గురుజాల క్రాస్ రోడ్డు వద్ద రైతులకు మద్దతుగా రాస్తారోకో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట బి ఆర్ ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మట్లడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ప్రతీ ఎకరాకు రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 15 వెలు ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయ్యిన తరువాత ఇప్పుడూ ఎకరాకు 12 వెలు ఇస్తాం అని రైతులను మోసం చేస్తుంది అని విమర్శించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత రైతులకు రైతుభరోసా ఇవ్వకుండా ఒక ఎకర రైతు కు రూ 17500/- బాకి ఉంది అని విమర్శించారు.రైతులకు రుణ మాఫీ 40 వేల కోట్లు చెయ్యవలసి ఉండగా కేవలం 20 వేళ కోట్లు మాఫీ చేసి సగం మంది రైతులకు రుణ మాఫీ చేయకుండా మోసం చేస్తుంది అని విమర్శించారు.కేసీఆర్ వ్యవసాయం ను పండుగల చేసి రైతులకు మేలు చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం దండగ అనే విధంగా చేయలని కుట్ర చేస్తుంది అని విమర్శించారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్నీ హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మనాభ రెడ్డి,మోటురి రవి,కట్ల సుదర్శన్ రెడ్డి,మండల పార్టీ ఉప అధ్యక్షులు అల్లి రవి,మంచిక రాజు,కందుల రాజిరెడ్డి,ముస్కుల దేవేందర్ రెడ్డి, అశోక్,బాలు,బుస శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బతీసిందే బిఆర్ఎస్ పార్టీ

వలిగొండ జనవరి 6 ప్రజా గొంతుక ప్రతినిధి



10 సంవత్సరాల టిబిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కోలుకోలేని దెబ్బతీసి ప్రజలను నట్టేట ముంచిందే బి ఆర్ఎస్. పార్టీ. అని.వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దగ్గర అవుతున్న తీరును సహించలేక ఓర్వలేని గుణంతో అబద్ధాలు ప్రచారం చేస్తుందన్నారు అసలు మీకు నాయకుడు అంటూ ఉన్నాడా అని ఎద్దేవా చేశారు కేసీఆర్ ఎక్కడ అని వారు నిలదీశారు ప్రజల ఓట్లతో గెలిచి కనీసం శాసనసభకు రాకుండా ఉన్నటువంటి చరిత్ర కేసీఆర్ బిఆర్ఎస్ .పార్టీకే దక్కింది అన్నారు ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నమ్మే పరిస్థితిలో లేరని ఎన్ని కాకమ్మ కథలు చెప్పిన టిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతే అని ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య. కుంభం విద్యాసాగర్ రెడ్డి గరిసే రవి. చెరుకు శివయ్య శంకరయ్య బత్తిని పాండు కొండూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మెదక్ డిఇఓ.

మెదక్ టౌన్. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 6:

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల దాహార్తి తీర్చడం కోసం వాళ్ళ చంద్రశేఖర్ సేవా సంస్థ వారి దాతృత్వంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. దీనిని మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధిపతి శ్రీమతి భారతి,జిల్లా కోఆర్డినేటర్ సుదర్శన్ మూర్తి,మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేఖా, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజావాణిలో నీటి సమస్యలపై అధికారులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని వివిధ డివిజన్లలో ఆదర్శనగర్, దేవభూమి నగర్, మెట్కాన్ గూడ, శారదా కాలనీ, కెకెఎమ్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, కళావతి నగర్, శ్రీవేను ఎంక్లవ్, చింతల్, సూరారం కాలనీ, జగద్గిరిగుట్టలో నీళ్లు లో ప్రెజర్ సరిపడే త్రాగునీటి సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్ ల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా అధికారులను నిలదీసి ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు.అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రజల సంక్షేమం కోసమే అన్నారుప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విధానం అధికారులు మర్చిపోయి.. ఈ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.మళ్లీ ఈ విధంగా చేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధికారుల తెలియజేసారు.

# పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..




మండలంలోని పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ను ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎండి గౌస్ మొయినుద్దీన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా గౌస్ మయినుద్దీన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పిఆర్టియు ముందంజలో ఉంటుందని అన్నారు




# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు పాటించాలి : శాయంపేట ఎస్సై పరమేశ్వర్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్ద కోడెపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని తల్లిదండ్రులు బయటికి వెళ్లేటప్పుడు హెల్మెట్ తీసుకోని వెళ్లాలని తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అతివేగంతో డ్రైవింగ్ చేయొద్దని తగు సూచనలు చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ధ్యాన శిక్షా తరగతులు

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సోమవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ లో ఇంటర్మీడియట్ డైరెక్టర్ సూచనల మేరకు హెల్ప్ ప్రోగ్రాం ద్వారా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ట్రైనర్లు ఎ.రాజేందర్ , పి శంకరయ్య ,విద్యార్థులకు హార్ట్ ఫుల్ నెస్ ధ్యానము శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థిని ,విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడిలకు లోను కాకుండా పరీక్షలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో హాజరయ్యే విధంగా ఈ తరగతులు దోహదం చేస్తాయని వారు వివరించారు. ఈ తరగతులకు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి , హెల్ప్ ఇంచార్జ్ గణేష్ , అధ్యాపకులు దేవేందర్, సునీల్ ,రాజేందర్, విక్రమ్, నిర్మల, రమేష్ , అరుణ, శ్రీధర్ వాలంటరీలు రమాదేవి, శివప్రసాద్ పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు కు భద్రాచల ముక్కోటి ఏకాదశి ఆహ్వానం

శ్రీరామకోటి భక్త సమాజ సంస్థ చేస్తున్న సేవకు గుర్తింపు

ప్రజా గొంతుక గజ్వేల్



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈనెల 10వ తేదీన కన్నుల పండుగగా జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు (ముక్కోటి ఏకాదశి) కి గాను సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థకు ప్రత్యేక ఆహ్వానాన్ని పంపింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు,భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం వారు మా సంస్థ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు గుర్తించి ప్రతి సారి ప్రత్యేక ఆహ్వానాన్ని పంపడం ఆనందంగా ఉందన్నారు. మా సేవలు గుర్తించి ఇలాంటి అవకాశం ఇవ్వడం మాపై ఉన్న భక్తికి నిదర్శనం అన్నారు.ఉత్తరద్వారం ద్వారా ముక్కోటి దేవతల దర్శన భాగ్యం పొందడం ఎన్నో జన్మల పుణ్య ఫలం అని అన్నారు.




# హెచ్ఎంపీవీ..కరోనా వైరస్ లా ప్రమాదకరమా.?

డా యం.రాజీవ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



హెచ్ఎంపీవీ..కరోనా వైరస్ కొత్తదేమీ కాదని, ఎన్నో ఏళ్లుగా చాలా దేశంలో ఉందని డా.యం.రాజీవ్ తెలిపారు.ఇది కరోనా లాంటిది కాదని, కరోనా మహమ్మారిలా అయ్యే అవకాశాలు లేవంటున్నారు. సాధారణంగా పదేళ్ల కంటే తక్కువ వయసులో ఉన్న వారిలో, వృద్ధులలో, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో హెచ్ఎంపీవీ సంక్రమిస్తుందని అయన పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన 4-7 రోజులలో కోలుకుంటారని వివరించారు.

# వాడ బలిజ సేవ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షు ల కు ఘన సన్మానం

ప్రజా కొత్త న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వాడ బలిజ సేవ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు చింతూరి వెంకట్రావు ఘనంగా సన్మానం తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం నియోజవర్గ పర్యటనలో భాగంగా చర్ల మండలం మొగలిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంటికి వెళ్లి సాల్వాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్రా దామోదర్ అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు ఉపాధ్యక్షులు గగూరి రమణయ్య గార ఆనంద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్ వాడ బలిజ యువ నాయకులు డాక్టర్ కొప్పుల రాంబాబు.జిల్లా ఉపాధ్యక్షులు గౌర్ల మధు.చర్ల మండల అధ్యక్షులు ఎర్రావుల ప్రేమ్.వాజేడు మండలఅధ్యక్షులు గార నాగార్జున రావు. మండల ముఖ్య సలహాదారు ఎక్కలకుమార్.గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా 15000 చెల్లించాలి.

## పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి. ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి





రైతు భరోసా క్రింద రైతులందరికీ 15 వేల రూపాయలు చెల్లించాలని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు రైతులకు రైతు భరోసా క్రింద 12000 మాత్రమే ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినందుకు గాను, రైతులందరికీ ఎటువంటి షరతులు లేకుండా 15000 రూపాయలు ఇవ్వాలని కోరుతూ నిరసన దీక్ష బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేసినారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం ముగిసినప్పటికీ వారు ఇచ్చిన వాగ్దానాల అమలులో జాప్యం చేస్తూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు న్యాయం జరిగేంతవరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అనేక వాగ్దానాలు చేసి, వాటిని అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచుతుందన్నారు. రెండు రోజులు చర్చలు చేసి చివరగా తేల్చింది ఏమిటంటే రైతులకు రైతు భరోసా కింద 12000 మాత్రమే ఇస్తానని చెప్పడం రైతులను మోసం చేయడమే అని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని చెప్పిన, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని అమలు చేయాలని తెలియజేశారు. ఎలక్షన్ ముందు ఇప్పుడు తీసుకుంటే రైతుబంధు పదివేలు మాత్రమే, మేము వస్తే 15000 ఇస్తామని తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాడు దానిని అమలు చేసే విషయంలో మాత్రం రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా పెన్షన్ 4000 పెంచుతామని తెలిపి,13 నెలల కాలం పూర్తయిన కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి పెంచకపోగా, రెండు నెలల పెన్షన్ కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. మీరు ఒక్కో పెన్షన్ దారునికి దాదాపుగా 28 వేల రూపాయలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందని పేర్కొన్నారు. రైతు భరోసా విషయంలో కూడా ఒక ఎకరం ఉన్న రైతు మీరు ఇచ్చిన మాట ప్రకారం 25 వేల నష్టం జరిగిందని తెలిపారు. ఎలక్షన్ ముందు గెలవడానికి మీరు ఇచ్చిన మాట ప్రకారం వారికి సకాలంలో రైతు భరోసా ఇచ్చినట్లయితే రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకునే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అంతేకాకుండా మా ఆడబిడ్డలకు ఎలక్షన్ సందర్భంగా ప్రతి నెల 2500 ఇస్తామని చెప్పి, దానిపై ఇప్పటివరకు ఒక్క మాట కూడా మాట్లాడకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఒక్కో ఆడబిడ్డకు సుమారు 30 వేల రూపాయలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందని, వెంటనే ఆడబిడ్డలకు ప్రతినెల 2500 వేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కళ్యాణ లక్ష్మి విషయంలో కూడా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని పేర్కొని, ఈ సంవత్సర కాలంలో ఎంతోమందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ తులం బంగారం ఎగ్గొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆనాడు గెలవడానికి ఎన్నో పథకాలను తెలియజెప్పి, ఈరోజు మాత్రం వాటి అమలు విషయంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మీరు చేసిన వాగ్దానాలను ఇప్పటికైనా నెరవేర్చే దిశలో ముందుకు వెళ్లాలని, ముఖ్యంగా రైతులను ఆదుకోవాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని , రైతులను పూర్తిస్థాయిలో మీరుముంచే ఏర్పాటు చేస్తా ఉన్నారని, మీరు దానిని పునరాలోచించుకొని రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయలను ఇచ్చే విధంగా మీ వాగ్దానాలను అమలు చేయాలని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి ని డిమాండ్ చేశారు. రైతులందరి పక్షాన పెద్దపల్లి నియోజకవర్గం లో ని రైతులందరికీ న్యాయం జరగాలని, సన్న వడ్ల బోనస్ కూడా పూర్తిస్థాయిలో రాలేదని, రైతులందరికీ రుణమాఫీ కూడా పూర్తిగా కాలేదని, వీటన్నిటి విషయంలో పునరాలోచించుకొని మీరు ఇచ్చిన మాట ప్రకారం అన్నింటిని నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కోయడ సతీష్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు రహీం, చంద్రమౌళి, మాజీ ఎంపిటిసి లు పందిల లక్ష్మణ్, వైద్య శ్రీనివాస్, ముత్యాల రాజయ్య, మాజీ సర్పంచులు తీగల సదయ్య, ధాతు సదయ్య, నాయకులు సయ్యద్ ముబీన్ఉద్దీన్, ఖదీర్ ఖాన్, పెంచాల శ్రీధర్, వెన్నం రవి, పల్లె మధు, ఎడ్ల మల్లేశం, నెత్యట్ల సతీష్, శ్రీధర్, బొడ్డుపల్లి రమేష్, ఎండి సలావుద్దీన్, సయ్యద్ జావిద్దుద్దీన్, బుర్ర నరేష్ , బొంకూర్ అఖిల్, బొంకూరి నిఖిల్ ,ప్రేమ్ సాగర్, కొమ్ము సతీష్, ఖాదర్ , అన్వేష్ , పిఏసిఎస్ డైరెక్టర్లు మేకల కుమార్, ఈదునూరి జైపాల్, నాయకులు బండారి భూమయ్య ,కారుపాకల శంకర్ ,కనుకయ్య , కొంత సురేందర్, దేవేందర్ రెడ్డి , రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ల నొప్పులకు రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్ ఎంతో మేలు

యశోద ఆస్పత్రి డాక్టర్ దాచేపల్లి సునీల్ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 6) సూర్యాపేట:




మోకాలు నొప్పులతో బాధపడే వారికి అత్యాధునిక పద్ధతి అయిన రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్ ఎంతో ఉపయోగపడుతుందని సోమాజిగూడ యశోద ఆసుపత్రి డాక్టర్ దాచేపల్లి సునీల్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ జాజు హోటల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులోని గాంధీ మెడికల్ కాలేజీలో చదువు అభ్యసించిన అనంతరం 10 సంవత్సరాలు లండన్ లో అత్యాధునిక పద్ధతుల ద్వారా శిక్షణ పొందానని 2014లో భారతదేశానికి వచ్చి ఇప్పటివరకు అన్ని రకాల ఆపరేషన్స్ కలిపి 18000 పైగా చేశానని తెలిపారు. భారతదేశంలో నేను చేస్తున్న సేవలు గుర్తించి బ్రైటింగ్ టన్ హాస్పిటల్ మాంచెస్టర్ ఉత్తర కొరియా వారు ఆరు నెలల క్రితం నా సేవల గాను స్వర్ణ పథకం అదేవిధంగా టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ సైన్స్ వారు నా సేవలో ఒక నెల క్రితం లెజెండ్ ఇన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అవార్డుని అందించారని పేర్కొన్నారు. మోకాళ్ళ అరుగుదలను ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిత్య జీవితంలో ఇబ్బందుల కు గురికాకుండా ఉండాలంటే ఈ పద్ధతి ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ ఆపరేషన్ అనంతరం స్వల్ప సమయంలో ఫిజియోథెరపి పద్ధతి ద్వారా ఆపరేషన్ చేసుకున్న పేషెంట్స్ త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని, ఇటీవల సూర్యపేట కు చెందిన అర్చకులు మంత్రమూర్తి శంకరా మూర్తి, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి సంజీవరావు, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆపరేషన్ అనంతరం త్వరగా కోలుకున్నామని చెప్పారు. ఆరోగ్య భద్రత, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్, ఈ హెచ్ ఎస్, అన్ని రకాల ఇన్సూరెన్సులు వర్తిస్తాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ యు, పరమేష్ అసిస్టెంట్ మేనేజర్ టి. రాంప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రైతులకు రైతు భరోసా 15000 పూర్తిస్థాయిలో చెల్లించాలి

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 6

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోరేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకి రైతు భరోసా రూ.15000/-,రెండు లక్షల ఋణమాఫీ,వరి ధాన్యం కి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు శాయంపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సెంటర్ కూడలిలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ రెడ్డి ప్రతి రోజు రోజుకో మాట చెప్పుకుంటూ కాలం వెళ్ళదీస్తుంది తప్ప ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు.ఈ రోజు రైతులను మోస పూరిత మాటలతో వంచిస్తూ చేస్తున్న పరిపాలనకు, రేవంత్ రెడ్డి మొండి వైఖరిని నిరసిస్తూ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రైతు భరోసా రూ. 15000/- లను,పూర్తి స్థాయిలో రైతుకు రెండు లక్షల ఋణమాఫీ చేయాలి,సన్న వడ్లతో పాటు, దొడ్డు వడ్లకు కూడా క్వింటకు రూ. 500/- బోనస్ ఇవ్వాలి ఈ కార్యక్రమంలో శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్.ఎం.యూనియన్ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ చేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి



:ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ -2025 ఆవిష్కరణలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ డిమాండ్ చేశారు.నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) లో గత 25 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరి లో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు వీరికి ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఇవ్వవలసి ఉన్నప్పటికీ దానిని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని భవిష్యత్తులో వీరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు సిబ్బందికి జరిగిన అన్యాయంపై గతంలో అనేక పోరాటాలు నిర్వహించటం ద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేసి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఉన్నటువంటి అధికారులు తెలియజేశారని ప్రస్తుతం ఎన్. హెచ్.ఎం. డైరెక్టర్ మరియు కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి సమస్యలపై దృష్టి సారించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారి సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఏడాది దాటిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకులతో సమస్యలపై చర్చించి పరిష్కారం చేయాలని ఈ సభ ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి గంగారబోయిన జ్యోతి, కవిత రాష్ట్ర నాయకులు నరసింహ, సుమన్, ఉప్పలయ్య, నోముల కవిత తదితరులు పాల్గొన్నారు.

# ధర్మోజి గూడెం గ్రామంలో బిఆర్ఎస్, డీఎస్పీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, డిఎస్పి పార్టీలకు చెందిన నాయకులు సోమవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి గ్రామ కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరినారు. బిఆర్ఎస్ నుండి బోనకుర్తి రాజు, బద్రి రమేష్ శ్రీలత దంపతులు, లింగాల వరదరాజు, ధర్మసమాజ్ పార్టీ నుండి దాసరి శ్రీకాంత్ ఊదరి ప్రవీణ్ దాసరి రాఘవేంద్ర దాసరి శివాజీలి లు చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొంతం భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య,మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, ఊదరి లింగయ్య, చెన్నోజు విజయ చారి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డు అందుకున్న సంజీవ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడిగా మాటేటి సంజీవ్ కుమార్ ఎంపికయ్యారు. ఆదివారం కరీంనగర్ లో లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో లయన్ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ, పాలమూరు యూనివర్సిటీ చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డును అందుకున్నారు. ఉత్తమ జిల్లా కోశాధికారిగా పూసాల సాంబమూర్తి అవార్డు అందుకున్నారని మాటేటి సంజీవ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ చేయడంలో సదా ముందు వరుసలో ఉంటుందని, అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్,ఆడెపు సదానందం,జూపల్లి తిరుమల్ రావు,ఎరబల్లి సుధీర్ రావు,పల్లా అనిల్,హరహ చక్రవర్తి,నోముల వేణు గోపాల్,నరేందర్,కోడూరి సతీష్,కోడూరి వెంకటేశం,సతీష్,దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముకేశ్ చంద్రార్కర్ మర్డర్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

ప్రజా గొంతుకన్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఛత్తీస్గఢ్ జర్నలిస్టు ముకేశ్ చంద్రార్కర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు సురేశ్ చంద్రార్కర్ను పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్లోని తన డ్రైవర్ ఇంట్లో తలదాచుకుంటున్న ఆయన్ను ఆదివారం రాత్రి సిట్ అదుపులోకి తీసుకుంది. అతడి జాడ కనుగొనేందుకు పోలీసులు 200 సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. 300 మొబైల్ నంబర్లను ట్రేస్ చేశారు.సురేశ్ భార్య ను విచారించడమే కాకుండా అతడి బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్ చేశారు.

# మన ఊరు మన బాధ్యత

ఆర్టీఐ రక్షక్ పోరాటానికి స్పందించిన అధికారులుప్రజా గో గొంతుక న్యూస్ / చౌటుప్పల్




యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం పీపల్ పహాడ్ రోడ్డుపై డ్రైనేజీ నీరు సమస్యపై ప్రజల ఇబ్బందుల గురుంచి ఆర్టీఐ రక్షక్ సంస్థ రోడ్డుపై పరిశీలించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రోడ్డు పై మరమ్మతులు చేయడం జరిగింది. స్పందించిన అధికారులకు ఆర్టీఐ రక్షక్ సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ సభ్యులు రోశనగరి యాదయ్య, జినమోని బుగ్గ రాములు, రోశనగరి అంజయ్య, వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# బండి రమేష్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన హెచ్.ఏ.ల్ యూనియన్ నాయకులు

ప్రజా గొంతుక కూకట్ పల్లి

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోఖే తో నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, కూకట్పల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టి మాజీ అధ్యక్షులు కర్క పెంటయ్య, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, హెచ్. ఏ. ల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కూతాడి కృష్ణా, జాయింట్ సెక్రటరీ వెంకటపతి, నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరి పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# ఎన్ఎస్యుఐ గొల్ల జాన్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ స్మారక క్రీడా పోటీలు

ప్రారంభించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తెలంగాణ ఎన్ఎస్యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో చింతల్ హెచ్ ఎమ్ టి గ్రౌండ్స్లో ఇందిరా గాంధీ ఎన్ఎస్యుఐ స్మారక క్రీడా పోటీలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అనేక పాఠశాలలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి. ఈ క్రీడా పోటీలను కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్లో ప్రతి సంవత్సరం ఈ క్రీడలను నిర్వహిస్తున్న గొల్ల జాన్ ఎన్ఎస్యుఐ బృందాన్ని అభినందించారు. మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది ఈ విధంగా క్రీడలను నిర్వహించడం కొనసాగించాలాన్నారు.ఎన్ఎస్యుఐ తరపున గొల్ల జాన్ అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం సంస్థను రాష్ట్ర స్థాయిలో బలోపేతం చేయడం గమనిస్తున్నానని,ఎన్ఎస్యుఐ లో జాన్ నిజమైన నిబద్ధత కలిగిన నాయకుడని శ్రీశైలం గౌడ్ అన్నారు.



# రాజీవ్ గాంధీ నగర్ లో కోటి రూపాయల సి.సి రోడ్డు పనుల పరిశీలన

నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

ప్రజా పాలన ప్రభుత్వంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సి.సి రోడ్ పనులను సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ సిబ్బంది ని అడిగి తెలుసుకొని నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇందులో భాగంగా రాజీవ్ గాంధీనగర్ బస్తి వాసులు వివిధ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, శరత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు ఎన్ ఎమ్ సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా హెల్మెట్ లేని వాహనదారులకు రోడ్డు భద్రతపై దుమ్ముగూడెం పోలీసులు సోమవారం లక్ష్మీనగరం ఎస్బిఐ బ్యాంకు సెంటర్లో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రమ్ సింగ్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం పోలీసులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఐ బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో ఎస్సై లు పి. గణేష్, వారి సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించి, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడుపుతున్న వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సిఐ బి. ఆశోక్ మాట్లాడుతూ-గత 2024 సంవత్సరం లో దుమ్ముగూడెం మండలంలో అన్ని రకాల రోడ్ ప్రమాదాల కేసులు 17 నమోదయ్యాయని, ఈ ప్రమాదాలలో మొత్తం 12 మంది వాహనదారులు చనిపోయారని, చనిపోయిన వారిలో అందరూ హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు బలమైన గాయాలు తగిలి చనిపోయారని తెలిపారు. అదే హెల్మెట్ ధరించి ఉంటే వీరందరి ప్రాణాలు నిలబడేవని, యాక్సిడెంట్లకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఉదాహరణగా చూపిస్తూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్ఐ పి.గణేష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న కొండూరు సిపిఐఎం జనరల్ బాడి సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ జనరల్ బాడీ గడగొట్టి జంగయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశాలలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు బీమా రైతు భరోసా సంవత్సరానికి 15000 ఇస్తానని ఇప్పుడు 12000 అనడం విడ్డూరం పేద మధ్యతరగతి రైతులకు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఈరోజు రైతులను నటించడం జరిగింది రైతులకు వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నటించటం ముంచింది సంవత్సరం గడుస్తున్నా నేటికీ కూడా రైతు భరోసా ఇవ్వలేని సితికి చేరింది వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ సబ్ శాఖా కార్యదర్శులు తిగుల్ల రమేష్ ఎస్కే ఇబ్రహీం బక్కయాదయ్య చేగూరి నరసింహ బోయిని బిక్షం పగడాల బిక్షం తూర్పు నూరి రాములు చీమకండ్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులపై బైండోవర్ కేసు నమోదు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



కోడి కత్తులు తయారుచేసి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసులు సోమవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామానికి చెందిన కారం చలపతి, కారం కన్నప్ప అనే ఇద్దరు వ్యక్తులు, వారి ఇంటి వద్ద కోడిపందాలకు వినియోగించే కోడి కత్తులు తయారు చేస్తుండగా, వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వీరి ఇరువురుని, దుమ్ముగూడెం మండల తాసిల్దారు ఎదుట హాజరు పరిచి ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయలు బైండోవర్ చేయగా, పట్టుబడిన వారి వద్ద నుండి 15 కోడి కత్తులను పోలీసులు స్వాధీనపరచుకున్నారు. కొంతమంది వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాన్ని ఆసరాగా చేసుకొని, సరిహద్దు ప్రాంతాలలో కోడిపందాల ఆటలు నిర్వహిస్తున్నారని, దీంతో ఆదివాసీ ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని, అసాంఘిక కార్యకలాపాలైన కోడిపందాలు పేకాట ఇతర జూదం వంటి ఆటలు నిర్వహించిన ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొన్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరించారు. వారం రోజుల క్రితం ఇదే సరిహద్దు ప్రాంతంలో కోడి పందాల ఆటను ఆడుతున్న 25 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 15 బైక్ లను,నగదు రూ. 11110/- స్వాధీనం చేసుకోవడం జరిగిందని దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శిగా సామకూర రాజయ్య నియామకం



ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్

బడుగు బలహీన దళిత వర్గాల ప్రజా నాయకుడు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కార్మిక బాంధవుడు డాక్టర్ జి సంజీవరెడ్డి మరియు యరగాని నాగన్న గౌడ్ జాతీయ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి స్టేట్ కార్యదర్శి సుడుగు జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నటువంటి సామకూర రాజయ్య తండ్రి లింగయ్య గ్రామం తంగడపల్లి మండలం చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శిగా నియామకం అయినారని ఐ ఎన్ టి యు సి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం అన్నారు సోమవారము నుండి నియామకం అమలులోకి వస్తుందని ఆయన అన్నారు.

# నమ్మి ఓటేసిన పాపానికి రైతన్నలను నట్టేట ముంచి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంను రైతన్నలు పాతరెస్తారు.

## మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:







రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి 15000 ఇస్తామని 12000 లకు కుదించి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతంగానికి సంఘీభావంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ రోజు వరంగల్ తూర్పు ఖిలా వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెట్రోల్ పంప్ జంక్షన్ వద్ద తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో రైతన్న మద్దతు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ విధంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతు...ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించి రైతన్నల పొట్ట కొట్టారు.రైతులకు జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి వారి పొట్ట కొట్టిన రేవంత్ రెడ్డిని మరియు కాంగ్రెస్ ప్రభుత్వంను అదే రైతన్న సోదరులు మట్టిలో కరిపిస్తారు.కేసీఆర్ రైతన్న పాలిట రైతు బంధు గా నిలిచారు.రేవంత్ రెడ్డి రైతన్న పాలిట రాబందుగా మిగులుతారు.తెలంగాణ చరిత్ర లో రేవంత్ రైతు ద్రోహిగా మిగిలిపోతాడు,కాంగ్రెస్ రైతంగానికి చేసిన ఈ ద్రోహం తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా ఉండిపోతుంది.స్థానిక శాసనసభ్యురాలు జిల్లా మంత్రి ఈ నియోజకవర్గం సమస్యలను కూడా పట్టించుకోవడం లేదు,నమ్మి ఓటు వేసిన పాపానికి నియోజకవర్గం అభివృద్ధి ని అంధకారంలో ముంచేసారు.అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ఒక్కటి అంటే ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజల జీవితాలతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుంది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలి లేని పక్షంలో రానున్న రోజుల్లో మా బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఎదురుకుంటారు అని నరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి,మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,మహిళా నాయకురాలు,యూత్ నాయకులు,41 వ డివిజన్ ఇన్చార్జి రమేష్,మంద సతీష్, సోషల్ మీడియా ఇన్చార్జి మహ్మద్ అలీ,ఫకీర్,అజారుద్దీన్,అజీజ్,39వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె చేరాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇ.వి(ఎలక్ట్రికల్)బస్సులను ప్రారంభించినమంత్రులు,ఎమ్మెల్యేలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:













తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ (ఇ.వి )బస్సులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర రెవెన్యూ,గ ృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అటవీ,దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు,ఎంఎల్ సి శ్రీ బస్వరాజు సారయ్య,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు,%ఖఖణూ% చైర్మన్ శ్రీ ఇనగల వెంకట్రాం రెడ్డి ,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ అజీజ్ ఖాన్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర? మరియు రోడ్డు రవాణా సంస్థ అధికారులు,జిల్లా కలెక్టర్ లు శ్రీమతి పి.ప్రావీణ్య,సత్యశారద,%చీూణజూ% చైర్మన్ తదితతరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా నూతన వాహనాలను మంత్రులు జెండా ఊపి ప్రారంభించారు.మొత్తం 112 ఎలక్ట్రికల్ (ఇ వి)బస్సులను జిల్లాకు కేటాయించడం జరిగింది ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 48 గంటల్లోనే అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకం.గడిచిన ఏడాది కాలంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 127 కోట్ల మహిళలు ప్రయాణాలు చేశారు.మహిళల్లో ఉచిత బస్సు పథకం ద్వారా సామాజిక అభ్యున్నతి కలిగింది.హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి 112 ఇవి బస్సులు రాష్ట్ర నలుమూలలకు నడవనున్నాయి.ఇచ్చిన మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోంది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నాం.పదేళ్లలో కనీస మౌళిక వసతులు కల్పించడంలో విఫలం అయిన గత పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారు.హనుమకొండలో మంత్రుల పర్యటన సందరరేగా అక్కడక్కడ అడ్డంకులు స ృష్టించాలని చూస్తున్నారు.మీకు ప్రజలే బుద్ధి చెప్పిన కూడా ఇంకా తత్వం మారకపోవడం సిగ్గుచేటు.మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన కాలంలో సుమారు 4500 కోట్ల పై చిలుకు ఆదాయం పొదుపు చేసుకున్న మహిళలు.సంక్రాంతి పండుగ తరువాత కొత్త రేషన్ కార్డ్ లు, పెన్షన్లు పంపిణీ,ఇందిరా రైతు భరోసా పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# న్యాయంచేయాలనికోరుతూ

## యువకుని ఇంటి ముందు యువతి ధర్నా

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 6) సూర్యాపేట: ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేశాదని యువకుని ఇంటి ముందు న్యాయం చేయాలని కోరుతూ పట్టణానికి చెందిన యువతి ధర్నా చేసిన ఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ లో సోమవారం చోటుచేసుకోంది. గత రెండేళ్లుగా సూర్యాపేట జిల్లా కేంద్రం సుందరయ్య నగర్ కు చెందిన యువకుడు పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి మోసం చేశాడని యువతి ఆరోపించింది. యువకుని తల్లిదండ్రులు తనను పెళ్లి చేసుకోవద్దని బలవంత పెట్టడంతో తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని అనంతరం అతనే ప్రభుత్వ జనరల్ చేర్పించాడని రెండు రోజుల తర్వాత తనను ఆసుపత్రిలో వదిలేసి వెళ్లాడని పోలీస్ స్టేషన్లో పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి తల్లిదండ్రుల మాటలు విని ఒంటరిదాన్ని చేశాడని తన తల్లిదండ్రులు నన్ను వదిలేశారని ఎలాగైనా తనకు న్యాయం చేయాలని లేకపోతే ఆత్మ హత్యే శరణ్యమని యువతి ఆరోపించింది. ఆ యువకునితోనే పెళ్లి జరిపించాలని యువతి కోరింది.

# ప్రగతి వనం పార్కును నూతనంగా ఆధునికరించాలి

ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ప్రజా గొంతుక న్యూస్ జనవరి 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ రుద్రంపూర్ లోని ప్రగతివనం పార్క్ 2025 జనవరి 6 సోమవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సందర్శించి ప్రగతి వనాన్ని మరియు చెరువును, బతుకమ్మను నిమజ్జనం చేయు ఘాట్ ను అలాగే నూతనంగా నిర్మించిన ట్యాంకుబండ్ ను అలాగే ఆర్చ్ నిర్మాణం కొరకు స్థలమును అలాగే పార్కును సందర్శించడానికి వచ్చిన వీక్షకుల వాహనాలను పార్కింగ్ చేయి స్థలాలను పెంచాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అలాగే చెరువులో బోటింగ్ కు కావలసిన పనులను పూర్తి చేయాలని ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ కి ఆదేశించారు.ప్రగతి వనం పార్క్ ను ఇంకా నూతనంగా ఆధునికరించాలని అందుకు అవసరమైన వసతులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి మరియు ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇంచార్జ్ ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, డిజిఎం (పర్సనల్ ) బి. శివ కేశవరావు, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రమేష్, డిజిఎం (ఫారెస్ట్) హరి నారాయణ, జీకే ఓ సి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ మధుకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీ శ్రీనివాసరావు, డివై.ఎస్.ఈ (సివిల్) అచ్యుతరామయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన సదస్సు

ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి ట్రినిటీ హైస్కూల్లో సోమవారం రోజున పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య గారు ట్రాఫిక్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధన గురించి వివరించారు మైనర్లు బైక్ రైడ్ చేయవద్దని అన్నారు.అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ ను విధిగా పాటించాలని మరియు రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదు అని చెప్పారు.విద్యార్థులకు మీ తల్లిదండ్రులు మీ పుట్టినరోజు సందర్భంగా మీకు కేక్ కట్ చేయిస్తారు.అలాగే నూతన వస్త్రాలు తెస్తారు మీరు మీ డాడీ కి మీ బర్త్ డే గిఫ్ట్ గా హెల్మెట్ కొని ఇవ్వాలని చెప్పారు అలాగే కార్లో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వై రామ్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ డి జైపాల్ రెడ్డి కానిస్టేబుల్ వెంకటేష్ ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ మంజుల మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం కరాటే నేషనల్ చాంపియన్ షిప్ లో లిటిల్ లారెన్స్ హై స్కూల్ విద్యార్థుల,కరాటే మాస్టర్ గణిపాక రవి శిష్యుల విజయోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:







ఖమ్మం షాది కన్నా ఫంక్షన్ హాల్ లో మాస్టర్ రెన్సీ ఎంఏ గఫూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో వరంగల్ లోని లిటిల్ లారెన్స్ హై స్కూల్ చెందిన విద్యార్థులు గౌతమ్(గోల్డ్ మోడల్)శ్రేష్ట(గోల్డ్ మెడల్)సాయి శివ(గోల్డ్ మెడల్)అయాన్(గోల్డ్ మెడల్)హీనా(గోల్డ్ మెడల్)జెస్సిక(సిల్వర్ మోడల్)అస్మిత(సిల్వర్ మెడల్)మహిత్రి(సిల్వర్ మెడల్)మాస్టర్ గణపాక రవి శిష్యులు అత్యుత్తమ ప్రదర్శనతో గోల్డ్,సిల్వర్,మెడల్ను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ గణపాక రవి మాట్లాడుతూ..."కరాటే" అనేది కేవలం యుద్ధ కళ మాత్రమే కాదు,గౌరవం,శాంతి,క్రమశిక్షణ,ఆత్మరక్షణకు సంబంధించిన విద్య.కరాటే కటా (కదలికలు) ద్వారా మనస్సు శరీరాన్ని కేంద్రీకరించడం ప్రధాన లక్ష్యం.ఈ కళ ప్రాచీన ఒకినావన్ సంప్రదాయానికి దగ్గరగా ఉంది. 'కరాటే' అనే పదం ఆత్మరక్షణతో పాటు మనుషుల మధ్య గౌరవాన్ని కల్పించడానికీ ఉపయోగపడుతుంది" అని పేర్కొన్నారు.మాస్టర్ గణపక రవి శిష్యుల విజయాన్ని అభినందిస్తూ,"వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు.పోటీల్లో వరంగల్ ప్రతినిధులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి,వారి పట్టుదలతో గెలుపును సాధించారు.ఈ విజయం వరంగల్ ప్రాంతం యువతకు కరాటే అభ్యాసంలో నూతన శక్తిని అందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రెసిడెంట్ ఊరుగొండ చంద్రశేఖర్ మరియు సీనియర్ కరాటే మాస్టర్ పాయం సురేష్(తెలంగాణ పోలీస్ కోచ్)తుమ్మల పరమేష్ పాల్గొన్నారు.

# ఎస్ ఎన్ డి పి అధికారులతో పీఏసీ చైర్మన్ సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 06 (ప్రజాగొంతుక):



కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫుర్ నగర్ కాలనీ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు సైబర్ హి నుండి వయా జనార్ధన్ హిల్స్ యూరో కిడ్స్ స్కూల్ వరకు 25 కోట్ల 41 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే నాలల విస్తరణ నిర్మాణం పనులను ఆర్ సిసి బాక్స్ నిర్మాణం పనులు పై ఎస్ ఎన్ డి పి విభాగం ఇంజనీరింగ్ అధికారులతో పీఏసీ చైర్మన్ గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలా విస్తరణ పనులలో వేగం పెంచాలని ,యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని,అధికారులకు తెలియచేసారు . ప్రతి వర్షానికి వరద నీరు కాలనీలు ముంచెత్తడం జరుగుతుంది అని, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం జరుగుతుంది అని, భవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నాం అని, నాల విస్తరణ మరియు ,ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణము వలన ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తిచేయాలని అధికారులకు %ఖూాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని,రాబోయే వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజా అవసరాల దృష్ట్యా అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినది అని, యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పిఅధికారులు ఈఈ సత్యనారాయణ , డీఈ వశిధర్, ఏ. ఈ వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషిచేస్తా

బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.. ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# ఘనంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 06 (ప్రజాగొంతుక):



గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం గోపనపల్లి లోని కార్పొరేటర్ గారి కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు "జై గంగాధర్" నినాదాల మధ్య ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కటింగ్ నిర్వహించి, పుష్పగుచ్చాలతో సత్కరించి, శాలువాలు కప్పి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల భాగంగా కార్పొరేటర్ ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ప్రేమకు, నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రజల ఆశీర్వాదాలు తనకు శక్తిని, ప్రేరణను అందిస్తున్నాయని, మరింత కష్టపడి ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడం తన లక్ష్యమని చెప్పారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 06 (ప్రజాగొంతుక):



మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం కొండాపూర్ మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం నుంచి అభిమానులు, నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, అభిమానిలు, కాలనీ వాసులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కామారెడ్డిలో సివిల్ సప్లై. కార్మికుల బైక్ ర్యాలీ.

ప్రజాగొంతుక.
కామారెడ్డి ప్రతినిధి.
06/01/25.



. కామారెడ్డి జిల్లాఏఐటీయూసీ అనుబంధ సంఘం.. సివిల్ సప్లై హమాలీల ఆధ్వర్యంలో కామారెడ్డి ఆర్ డి ఓ ఆఫీస్ నుండి బైక్ ర్యాలీగా స్టేషన్ రోడ్ పాత బస్టాండ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ కు ర్యాలీగా బయలుదేరిన అమాలి కార్మికులు ఏఐటీయూసీ నాయకులు అనంతరం కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఆరు రోజులవుతున్న సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి సమస్యలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎగుమతి దిగుమతి రేట్లు ఈఎస్ఐ పీఎఫ్ ఏరియాస్ పని భద్రత సొంత గోదాములు నిర్మించాలని అలాగే ఎగుమతి దిగుమతి రేట్లను 29 రూపాయలకు ఒప్పందమైన ప్రభుత్వము సివిల్ సప్లై కమిషనర్ గారు అనేక సమస్యలు ఒప్పుకున్న కనీసం ఇప్పటివరకు జీవో నమోదు చేయకుండా ఆరు రోజులుగా కాలయాపన చేస్తున్నారని జీవో అడుగుతే పోలీసులతో అరెస్టు చేయించడం జరుగుతుందని వారన్నారు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా సివిల్ సప్లై అమాలీల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ సివిల్ సప్లై హమాలి గౌరవాధ్యక్షులు ఎల్ దశరథ్ బీరయ్య బాలరాజ్ సాయిలు మైపాల్ సాయిలు నాందేవ్ పద్మ బాజీ భీమయ్య శ్రీనివాస్ క ృష? రవి అశోక్ పందరి భూమయ్య దశరథ్ చెన్నయ్య సంతోష్ శ్రీనివాస్ సంపత్ బాలమల్లు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏడు గోదంలో కార్మికులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఖమ్మం కరాటే నేషనల్ చాంపియన్ షిప్ లో లిటిల్ లారెన్స్ హై స్కూల్ విద్యార్థి గౌతమ్ కు గోల్డ్ మెడల్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



ఖమ్మం షాది కన్నా ఫంక్షన్ హాల్ లో మాస్టర్ రెన్సీ ఎంఏ గఫూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో వరంగల్ లోని లిటిల్ లారెన్స్ హై స్కూల్ చెందిన విద్యార్థి గ్యాదే గౌతమ్(గోల్డ్ మోడల్)మాస్టర్ గణపాక రవి శిష్యుడు అత్యుత్తమ ప్రదర్శనతో గోల్డ్,మెడల్ను కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో మాస్టర్ గణపాక రవి మాట్లాడుతూ..."కరాటే" అనేది కేవలం యుద్ధ కళ మాత్రమే కాదు,గౌరవం,శాంతి,క్రమశిక్షణ,ఆత్మరక్షణకు సంబంధించిన విద్య. కరాటే కటా(కదలికలు)ద్వారా మనస్సు శరీరాన్ని కేంద్రీకరించడం ప్రధాన లక్ష్యం. ఈ కళ ప్రాచీన ఒకినావన్ సంప్రదాయానికి దగ్గరగా ఉంది."కరాటే"అనే పదం ఆత్మరక్షణతో పాటు మనుషుల మధ్య గౌరవాన్ని కల్పించడానికీ ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. మాస్టర్ గణపక రవి శిష్యుడు విజయాన్ని అభినందిస్తూ గ్యాదే గౌతమ్ ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను అని తెలిపారు. పోటీల్లో వరంగల్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి,తన పట్టుదలతో గెలుపును సాధించాడు. ఈ విజయం వరంగల్ ప్రాంతం యువతకు కరాటే అభ్యాసంలో నూతన శక్తిని అందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రెసిడెంట్ ఊరుగొండ చంద్రశేఖర్ మరియు సీనియర్ కరాటే మాస్టర్ పాయం సురేష్(తెలంగాణ పోలీస్ కోచ్)తుమ్మల పరమేష్ పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీమద్ భగవత్గీత అంజేసిన

తెలంగాణ రాష్ట్ర యస్ టి మోర్చా మహిళా కన్వీనర్ ఋబానోత్ జ్యోతి నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్. జనవరి: 06





భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతం రావుకి జన్మదిన సందరరేగా శు భాకాంక్షలు తెలియజేస్తూ శ్రీమద్ భగవత్గీత అందజేయడం జర్గింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంకల దీపక్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యస్ టి మోర్చా మహిళా కన్వీనర్ శ్రీమతి బానోత్ జ్యోతి నాయక్ ,ఎర్రగడ్డ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాగి సత్యనారాయణ , సీనియర్ నాయకులు మహేష్ కుమార్ , నర్సింగ్ , మరియు గోగికర్ రోహిత్ , పాల్గొన్నారు

# మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్మికుల సమావేశం.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 06/01/25.

కామారెడ్డి జిల్లా మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి గారు ఈ సమావేశానికి హాజరై మున్సిపల్ కార్మికులకు కనీస వేతనము 26000 ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ వేతనాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం వాటర్ వర్క్స్ ఎలక్ట్రిషన్ కంప్యూటర్ ఆపరేటర్లు శారటేషన్ కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈ సమావేశంలో ఆయన అన్నారు అదేవిధంగా ప్రమాదవశత్తు చనిపోయిన కార్మికులకు కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అదేవిధంగా పైన ఉన్నటువంటి అధికారుల వేధింపులు మానుకోవాలని ఆయన అన్నారు కామారెడ్డి మున్సిపల్ లో కనీస వేతనాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం నిత్యవసర సరుకులు ఇతర పెరుగుతున్న జీవో 60 ప్రకారం వేదానాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులో కామారెడ్డి మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు విఎల్ నరసింహారెడ్డి గారు ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు గారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ రైతు సంఘం నాయకులు దేవయ్య కామారెడ్డి మున్సిపల్ నాయకులు ఎం లక్ష్మణ్ రాజిరెడ్డి రాజు ఏ రాజు ఆర్ నర్సింగరావు అయాజ్ లక్ష్మణ్ కిషన్ జుబేర్ సుదర్శన్ శంకర్ రవీందర్ నర్సింలు సంగారెడ్డి రమేష్ రాములు అంజయ్య ఎల్లవ్వ పద్మ అంజమని లక్ష్మి క ృష? నీలం శ్రీనివాస్ విజయ్ కుమార్ శ్రీధర్ నరేష్ రాజా గౌడ్ నాగరాజు ప్రకాష్ ఈ కార్యక్రమంలో 150 మంది కార్మికులు పాల్గొన్నారు





# గాంధీ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్ లో ఉన్నటువంటి గాంధీ పార్కునీ సుందరీకరణగా తీర్చిదిద్దడానికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చర్యలు చేపట్టింది. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గాంధీ పార్క్ ని సందర్శించారు. గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. మంచి ఆహ్లాద కరమైనటువంటి వాతావరణాన్ని తలపించే విధంగా సాయంత్రం వేళల్లో పట్టణ ప్రజలు సేద తీరేందుకు అనుగుణంగా పచ్చని పైరు మొక్కలను పెంచడం, పార్కుని సుందరీకరణగా తీర్చేదిద్దేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్య, తాడూరి పరమేష్,గాంధీ విగ్రహాల కన్వీనర్ ప్రభాకర్ రావు, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ క ృషా?రావు,యానాల ప్రభాకర్ రెడ్డి, శ్రీమతి ఉజ్జిని మంజుల తదితరులు పాల్గొన్నారు



# మాట తప్పితే ఊరుకోం

ప్రజా గొంతుక గోపాల్ పేట్:-

గోపాల్ పేట మండల కేంద్రంలో సోమవారం బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో ధర్నా చేశారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈసారి రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వర్గానికి మరోసారి ద్రోహం చేసిందని భారత రాష్ట్ర సమితి ఆరోపించింది. ఏడాదికి ( రెండు పంట కాలాలకు కలిపి ) ఎకరానికి 15,000 రూపాయలు పొడిగిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు చేసిన వాగ్దానానికి కట్టుబడలన్నారు ప్రతి రైతుకు 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాంకుల్లో అప్పులున్న సగానికిపైగా రైతులను వదిలేశారని, ఇచ్చిన వాగ్దానాన్ని కంటితుడుపుగా మార్చారని ఆయన ఎత్తిచూపారు. ఇంకా చాలా పంటలకు హామీలు ఇచ్చిన బోనస్ కూడా కొంతమేరకే వచ్చిందని తెలంగాణ రైతులు ఇలాంటి ద్రోహాన్ని ఎక్కువ కాలం సహించబోరని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అమలు అన్ని పథకాలు అమలు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు మరియు అన్ని గ్రామాలా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చర్లపల్లి టెర్మినల్‌ను భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ఘనంగా ప్రారంభోత్సవం

ప్రజాగొంతుక న్యూస్ జనవరి 06, చర్లపల్లి ప్రతినిధి

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో రూ. 413 కోట్ల వ్యయంతో నిర్మించిన చర్లపల్లి టెర్మినల్‌ను భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందరరేగా ప్రధాని మాట్లాడుతూ.. వికసిత భారత్ లక్ష్యంలో భాగంగా ఒడిశా, జమ్ము కాశ్మీర్, తెలంగాణ రాష్ట్రాలలో టెర్మినల్స్‌ను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లపై ఉన్న రద్దీని తగ్గించేందుకు చర్లపల్లి టెర్మినల్ కీలకంగా మారుతుందని, దీనివల్ల వస్తు రవాణా, వాణిజ్య వ్యాపారాలకు మరింత ప్రోత్సాహం కలుగుతుందని తెలిపారు. అంతేకాకుండా, ఈ టెర్మినల్ వల్ల నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలను కల్పించి ప్రజల జీవనోపాధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్టు దేవ్ వర్మ, కేంద్ర రైల్వే మంత్రి సోమన్న, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, హెూం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, మాజీ శాసన సభ్యుడు ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాల్గొన్నారు. అదేవిధంగా వర్చువల్‌గా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చర్లపల్లి టెర్మినల్‌ను ప్రారంభించినందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తెలంగాణలో మెట్రో రైల్వే విస్తరణ, ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి కేంద్రం సహకరించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతం, కీసర ఆర్డీఓ సైదులు, సౌత్ సెంట్రల్ రైల్వే సిబ్బంది, అధికారులు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితర పాల్గొన్నారు.

